"ఇప్పుడు స్కూలు ఫైనలు - 'ఊ' మీకు పరీక్షన్నట్టుంది. వెళ్ళండి తర్వాత మాట్లాడదాం." ఏడుకొండలూ, ఆయనా వెళ్ళిపోయారు. హనుమంతయ్య తను కూర్చునే కుర్చీ వైపు చూశాడు.

అది రంగూన్ నుంచి ప్రత్యేకం తెప్పించిన టేకుకుర్చీ. కిందా, వెనకా, చేతులదగ్గిరా అన్నిచోట్లా డన్‌లప్ కంపెనీ వారి మెత్తలు అమర్చబడిన కుర్చీ. మీటరు యిరవై రెండు స్పర స్ప్రెంగ్ నిక్కెడ్ బెల్లిన్ గుడ్డకొని, ప్రత్యేకించి బెంగుళూరు టయిలర్స్ చేత గలీబులు కుట్టించబడిన దిండ్లుగలకుర్చీ. మూడంతస్తుల మేడమీద వరూలనున్న ముఖ్యమైన గదిలో ముచ్చటగా ముస్తాబయిన కుర్చీ. ఏడువందల యేభైమంది విద్యార్థుల్నీ, ముఫ్ఫైమంది ఉపాధ్యాయుల్నీ యేలడానికి ప్రత్యేకించి పెట్టిపుట్టినఅదృష్టశాలి అమరసింహాసనం ఆ కుర్చీ. అయిదువందల జీతమూ, అనన్యమైన అధికారమూ అందు మీద కూర్చుంటే చాలు అందించే కల్పతరువు ఆ కుర్చీ. పాఠకులు దానికి ప్రాణం లేదనుకోవచ్చును — కేవలం కర్ర ముక్క అని కొట్టిపారెయ్యవచ్చు. కాని దానితో మాట్లాడ గలిగినంత ప్రేమించిన హనుమంతయ్యగారు యేమనుంటాడు.

"నేను లేని ఈ పదిరోజులూ నాకోసం బెంగెట్టుకున్నావు కదూ వెర్రిదాన!" కుర్చీ చెయ్యిమీద అతనిచెయ్యి వేసి ముద్దెట్టుకుందామని మూతిదగ్గిర పెట్టుకున్నాడు హనుమంతయ్య. గుప్‌మని కంపుకొట్టింది, గొడుంవాసన! "ఇంకేముంది,

"బాబూ ఈ రాజసేవ నావల్లకాదు. శెలవిప్పించండి" అన్నాట్ట. ఇగెందుకు చెప్పేరూ అంటే పెద్దవాళ్ళతో నౌకరీ అంటే కత్తి మీద సాము అన్నమాట. వెర్రి దివాన్లా శెలవుతీసుకోడానికి రాలేదు. అవునా?"

"చిత్తం."

హనుమంతయ్య వాచీ చూశాడు.

"చూశావా... నువ్వు వచ్చిందేమో పది నిమిషాలు లేటే, కాని అనవసరంగా గంట వేస్టు దీనికి కారకులెవరో ఊహించావా!"

"చిత్తం... నేనే నండి."

"ఇంకెప్పుడూ యిలాంటి తెలివితక్కువ పనులు చేసి పవిత్రమైన మా కాలాన్ని పాడుచెయ్యకు."

బతుకుజీవుడా అని బయటపడుతున్న పుండరీకాక్షుణ్ణి చూసి తనెంత నవ్వుకున్నాడని! ఆ మాటకొస్తే అదొక అనుభవమూ... ఆవాళ మిస్. దైవలీల ఏం చేసిందీ ... అదెంత చక్కని అనుభవం!

అసలు ఆ అమ్మాయి తనమీద దాడిచేస్తుందని తెలుసు. అందుకని ఆమె ఎప్పుడు వచ్చినా తలుపులయ్యచేత "దొరగారు యిప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నారు"; "బాగా అలసిపోయివున్నారు; ఇప్పుడెవరొచ్చినా మాటాడరు"; "నిద్ర పోతున్నారు, మళ్ళీ దర్శనం చేసుకోమన్నారు" ఇలా ఎన్ని సార్లో తిప్పించి పక్కకి తిరిగి నవ్వుకోలేదూ? ఆమె అయిదో

సారి వచ్చినపుడు మాత్రం తెలుపులయ్యేవిధవ ఒక తప్పటడుగు వేసి ఆమెకు దొరికిపోయాడు.

"దొరగారు చాలా కోపంమీద ఉన్నారు. ఇప్పుడొచ్చినా మీకు పనవదు."

"పనెలాగా చెడిపోయింది. అందుకోసం కాదు_ఆయనకి కోపంగా ఉండం తప్ప మరేమీ చేతకాదని అందరికీ తెలుసు. నేనూ కోపంగానే ఉన్నాను_ నాకు కావలసింది దద్దే, అడ్డులే."

దైవలీల చరచర గదిలోకి వచ్చేసింది.

"మీరెలాగా ప్రతినమస్కారం పెట్టరు గనుక నేనూ ముందు తొందరపడ్డం లేదు. మీరెలాగా కూచోమనరు గనక నేనే కూలబడుతున్నాను. నాకు ఓపిక లేదు మరి... అదిగాక, మీతో కొన్ని విషయాలు మాట్లాడి ముఖాముఖీ తేల్చుకోవాలి."

ఏమిటి దీని తెగింపు! నిజంగా తనకే నోటమాట రాలేదు. దైవలీల అక్క సుప్రభాతానికి చాలా జబ్బుచేస్తే అప్పటికప్పుడు బెజవాడ వెళ్ళింది. సుప్రభాతానికి మరీ సీరియస్ అయిపోతే ఆమెని విడిచి రీవోపెనింగ్ డేనాడు వచ్చి సంతకం పెట్టడానికి దైవలీలకి కుదరలేదు. వేసవి శలవులు ఆరువారాల జీతమూ ఆ పరిస్థితుల్లో యివ్వడానికి ఆడిటర్సు ఒప్పుకోరు. స్కూలు క్లోజింగ్ డేనాడూ, రీవోపెనింగ్ డేనాడూ సంతకాలు ఉంటేగాని మధ్యకాలం జీతాలు యివ్వరు అని రూల్సు హృదయంలేనివాటినే రూల్సు అంటారు. అది కటిక సత్యం. "స్కూలు తెరిచిన తారీకున నేను యిక్కడ వున్నట్టు సంతకం పెడతాను. ఆ మాత్రం

